తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం 10 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండు, మూడవ విడతలలో విధులకు నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.రెండవ విడత అనంతగిరి, చిలుకూరు, చివ్వెంల, కోదాడ,మోతె, మునగాల, నడిగూడెం, పెన్ పహాడ్ మండలాలలో ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకు సంబంధించి అక్కడ విధులు నిర్వహించేందుకు నియమించబడిన ఉద్యోగులు ఈ నెల 7నుండి 10 వరకు ఆయా మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ను **మిగతా 5లో**



## ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా అభ్యర్థులు సమన్వయంతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని కేశవాపురం క్రాస్ రోడ్లో గల అనూష ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు.
అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి **మిగతా 2లో**



## ఘనంగా దీక్షా విజయ్ దివస్

**చండూరు డిసెంబర్ 9 (జనంసాక్షి)**
తెలంగాణ వచ్చుడో కే.సీ.ఆర్ సచ్చుడో అని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుని, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా పదేండ్ల పాటు బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ చేసిన కే.సీ.ఆర్ పేరు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష విజయ్ దివస్ ను చండూరు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, క్షీరాబిషేకం చేసి గాలిలోకి గులాబీ బెలూన్లు ఎగురవేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న చంద్రకళ, అన్నేపర్తి శేఖర్, కొత్తపాటి సతీష్, కోడి వెంకన్న, పెద్దగోని వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, పున్న సైదులు, రావిరాల నగేష్, గుంటి వెంకటేశం, తేలుకుంట్ల జానయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచార హోరు

- ✧ గడపగడపకు తిరుగునున్న అభ్యర్థులు
- ✧ అభ్యర్థుల ఖర్చులపై ఎన్నికల అధికారుల నిఘా
- ✧ డబ్బులు మద్యం పంపిణీలపై పోలీసుల స్పెషల్ ఫోకస్

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
సర్పంచుల, వార్డు సభ్యుల గుర్తులు కేటాయించడంతో నేటినుండి పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా జరగనుంది. సర్పంచ్ పదవిని ఛేజిక్కించుకునేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీలు బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అగ్రనేతలు బరిలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. కొండమల్లేపల్లి మండలంలోని గ్రామాలలో మూడో విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ప్రచారాలు ముమ్మరంగా సాగనున్నాయి. అధికారమే లక్ష్యంగా అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఓటర్ల మనసు గెలుచుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఉపసంహారణలు, **మిగతా 5లో**



## నానం కృష్ణను భారీ మెజారిటీ తో గెలిపించాలి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి రూరల్, డిసెంబర్ 9(జనం సాక్షి)**
భువనగిరి మండలం బండ సోమారం గ్రామం లో ప్రచారం కార్యక్రమం లో పాల్గున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద 110 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగింది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఈరాపాక నర్సింహా, పిట్టల బాలరాజు, పడిగేలా ప్రదీప్, బింగి నరేష్ తదితరులు పాల్గున్నారు.







రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, మెప్మా సిబ్బంది,ఆశ వర్కర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.

జనంసాక్షి

# మైనార్టీ సమస్యలపై ఉసేత్తని ముఖ్యమంత్రి



**దేవరకొండ, డిసెంబర్ 09 (జనంసాక్షి)**
ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండలో నిర్వహించిన సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముస్లిం, మైనారిటీ సమస్యల పట్ల ఏ మాత్రం స్పందించకపోవడం విచారకరమని టిఆర్ఎస్ దేవరకొండ నగర ఉపాధ్యక్షుడు యండి ఇలియాస్ పటేల్ పేర్కొన్నారు. మంగళ వారం స్థానికంగా వారు ఓ ప్రకటన లో మాట్లా డుతూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండేళ్లు పూర్తైన రాష్ట్రంలో ఏ ఒక్క ముస్లిం మైనార్టీ సమస్య పరిష్కారం కాలేదని,ముఖ్యంగా మస్జీద్ ఇమామ్, మౌజన్ల వేతనాలు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దానిని పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇచ్చే వేతనాలు కూడా నెల నెల ఇవ్వకపోవడం ద్వారా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పెళ్లిళ్లు చేసుకుని ఏడాది పూర్తవుతున్న షాదీ ముబారక్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాలలు భష్టుపడి పోతున్నాయని, వాటిని పట్టించుకునే నాథుడే లేడన్నారు. అదేవిధంగా నగరంలో షాది ఖానా మరియు ఉర్దూ మీడియం పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, ఇప్పటి వరకు ఓ మైనారిటీ కమ్యూనిటీ హాల్, ఉర్దూ కళాశాల లేకపోవడం దేనికి నిదర్శనం అన్నారు. మైనార్టీ యువతకు ఋణాలు కల్పించి స్వయం ఉపాధి అవకాశాలు, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిన ప్రభుత్వం దానిని పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వస్తే తమ బాధలు చెప్పు కోవాలని చూసిన ప్రజలకు నిరాశ ఎదురైందని, తమ సమస్యలు పరిష్కారం అవు తాయని భావించి వేచి చూసిన ప్రజలకు నిస్పృహ మిగిలిందని పేర్కొన్నారు. కేవలం కేసీఆర్‌ను విమర్శించేందుకె సీఎం టూర్ పెట్టకున్నారని అయన ఈ సందర్భంగా ఏద్దెవా చేశారు.



# ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని అన్నారు.ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ సంజీవ్, తిరుపతి రెడ్డి,ఎస్సై జగదీష్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# లింగన్న గెలుపు.. లింగోటం అభివృద్ధికి మలుపు..

## ప్రజలు దీవిస్తే లింగోటాని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

## సర్పంచ్ అభ్యర్థి పోష మల్ల లింగయ్య



**కనగల్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**
మండలంలోని శే రిలింగోటం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పోష మల్ల లింగన్నను గెలిపించుకుంటేనే మా గ్రామపంచాయతీ అభివృద్ధి దిశా వైపుమల్లుతుందని ప్రజలు అంటున్నారు. మంగళవారం శేరిలింగోటం గ్రామపంచాయతీ లో కార్యకర్తలు పోచమల్ల లింగయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా పోటీ చేస్తున్న పో షమల్ల లింగయ్య మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అండదండలతో సర్పంచిగా పోటీ చేస్తున్నానని తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండటం నిధుల కొరత ఉండదని అభివృద్ధి కూడా ఎక్కడ ఆగద నీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజాసేవ చేయడమే కోసమే పోటీ చేస్తున్నానే తప్ప పదవి మీద మోజుతో కాదని గుర్తు చేశారు. ఆదరించి తమ అమూల్యమైన ఓటును బ్యాటుగుర్తుపై వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తే గ్రామ, ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

# అభివృద్ధితో చూపిస్తాం..

## మాజీ జెడ్పీటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్..

**కనగల్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**
ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే గ్రామాల అభివృద్ధి ఏమిటో చూపిస్తామని మాజీ జెడ్పీటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు. కనగల్ గ్రామపంచాయతీ తో పాటు మండలంలో 31 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచిగా పోటీ చేస్తున్నారని వారికి ప్రజలు సహకరించి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ మీద ప్రజల కు నమ్మకం లేదని, పొరపాటున టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే గ్రామాలు అభివృద్ధి చెందవని, అధికార పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించినట్లయితే గ్రామాలలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తాయని పేర్కొన్నారు . అనంతరం కనగల్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్సింగ్ మురళీధర్ గౌడ్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పగిడిమర్రిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగవెల్లి నాగమణి గెలుపు కోసం మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్ రెడ్డి లు కార్యకర్తలతో కలిసి ఓటర్లను స్వయంగా కలిసి అభ్యర్థించారు. తురకపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటికనేని నలిని గెలిపించాలని కోరుతూ ఆ గ్రామ మాజీ సర్పంచ్ కటికనేని వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తలతో కలిసి అభ్యర్థిని గెలిపించాలని మహిళలు, యువకులు భారీగా తరలి ఓటర్లను కోరారు.





# ప్రజల ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధిని సాధిస్తా

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిటికెల సుజాత జానయ్య

**మిర్యాలగూడ, డిసెంబర్ 9(జనంసాక్షి)**
ప్రజల ఆశీర్వాదంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తక్కెళ్ళపాడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిటికెల సుజాత జానయ్య అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరేందర్ గౌడ్ తో పాటుగా కార్యకర్తలతో కలిసి ఆమె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తక్కెళ్లపాడు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆనాటి ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేయకుండా దుర్వి నియోగం చేయడం వల్ల తక్కెళ్ళపాడు గ్రామం వెనకబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంతోపాటు, ప్రజా పాలన లో భాగంగా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసాను గ్రామం కోసం ఖర్చు చేసి తక్కెళ్లపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారముతో గ్రామంలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు.







### ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సరైన

## ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలి

**చండూరు డిసెంబర్ 9 (జనంసాక్షి)**
చండూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటును సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని, ప్రజలకు మంచిగా సేవ చేసే ప్రజాప్రతినిధులను మాత్రమే ఎన్నుకోవాలని ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సరైన ఓటు వినియోగం అవసరం అని ఎలక్షన్స్ వాచ్ కమిటీ నేషనల్ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు తన యొక్క సందేశంలో ఓటు విలువను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి బి. యాదగిరి, మండల తహసిల్దార్ రవికాంత్, మండల విద్యాధికారి ఊటుకూరు సుధాకర్ రెడ్డి , జలసాధన సమితి చైర్మన్ దుశ్చర్ల సత్యనారాయణ మరియు పాఠశాల హెడ్ మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ద్వారా ఓటర్ ప్రతిజ్ఞ చేయించనైనది.

## కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి..

### ఓటర్లు మోసపోవద్దు... మాజీ వైస్ ఎంపీపీ శ్రీధర్ రావు


**కనగల్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధలతో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ నాయకుల మాటలను ఓటర్లు ఓటర్లు మళ్లీ మోసపోయి గోస పడవద్దని మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు ఓటర్లకు సూచించారు. మంగళవారం మండలములోని తురకపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రామగిరి కలమ్మ తరపున కార్యకర్తలతో కలిసిఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ సర్పంచ్ అభ్యర్థి కలమ్మగురుతూ కత్తెర గుర్తుతో పాటు పార్టీ బలపరిచిన వార్డు సభ్యుల గుర్తులపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలో నిధులు లేవని ఓపక్క చెపుతుంటే నాయకులు మాత్రం నిధులు తెస్తామని అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ ప్రజల వద్దకు వెళ్లి మరొకసారి మోసం చేయాలని చూస్తున్నారని వారి మోసాలను తమ అమూల్యమైన ఓటు ద్వారా బుద్ధి చెప్పి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన తర్వాతనే ప్రజలను నాయకులు ఓట్లు అడగాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఆది మల్ల లింగయ్య, పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు కలమ్మ ప్రచారంలో పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ఆకట్టుకున్న మాక్ సర్పంచ్ ఎలక్షన్

**చండూరు డిసెంబర్ 9 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గీతా విద్యాలయంలో మంగళవారం మాక్ సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేయడం....ఓటర్లుగా గుర్తింపు కార్డులతో వచ్చి ఓటు వేయడం నిజమైన సర్పంచ్ ఎలక్షన్ కు ఏమాత్రం తీసిపోలేదు. ఒక్కసారి గా చూస్తే నిజంగా ఎలక్షనేమో అనిపించింది. ఎన్నికల అధికారులు... నామినేషన్ల ప్రక్రియ, నామినేషన్ ఉపసంహరణ, స్క్రూట్నీ ... అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం, ప్రచారాలు, సర్పంచి వార్డు సభ్యులకు వేరువేరుగా బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బూతులు, అందులో అధికారులు స్వస్తిక్ గుర్తుతో అభ్యర్థి గుర్తుకు ఓటు వేయడం ఇలా అన్ని ఎలక్షన్ ను తలపించాయి. పాఠశాల స్థాయిలో ఇలాంటి మాక్ సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించడం చాలా అరుదు. ఇలాంటి వాటి వలన విద్యార్థులకు ఎలక్షన్ పైన పోతే అవగాహన ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు తల్లిదండ్రులకు ఎలక్షన్ అంటే ఏంటో వివరిస్తారు.ఓటు హక్కు ఎంత విలువైనదో అనే అంశాలను కూడా విద్యార్థులకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ నిర్మాణంలో దేశ పౌరులను తయారు చేయడంలో ఇది కూడా ఒక భాగమే ఇలాంటి మాకు సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించిన గీతా విద్యాలయం కరస్పాండెంట్ నరసింహ చారికి ప్రత్యేక అభినందనలు.... సంకబుడ్డి శంకర్ నాథ్ పాత్రికేయులు...




## ఆదరించండి.. అందరికీ అందుబాటులో ఉంటా

### ఇస్కిల్ల సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకట్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం

**రామన్నపేట,డిసెంబర్ 9 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇస్కిల్ల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పైళ్ళ చందన వెంకటరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యకర్తలతో కలిసి 4,5,6 వార్డులలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.తనను ఆశీర్వదించి గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరారు. తాను ఎన్నికైతే, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.





## జాతీయ చదరంగం పోటీలకు ఎంపికైన కోదాడ విద్యార్థిని

**కోదాడ,( జనం సాక్షి ):**
జాతీయ చదరంగం పోటీలకు కోదాడ తేజవిద్యాలయ విద్యార్థిని ఎంపికైంది. డిశంబర్ 8 ,9 తేదీలలో పెద్దపల్లి జిల్లా అమర్చన్ కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు జరిగాయి. ఈ పోటీలను తెలంగాణ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలలో ఉత్తమ ప్రతిభ చాపిన ముగ్గురు చొప్పున మ్మొత్తం 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కోదాడ తేజ విద్యాలయలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని భూక్య యోగ్యత ఐదు రౌండ్లు జరిగిన పోటీల్లో 4.5 పాయింట్లు సాధించి మంచి ప్రతిభను కనబరిచి %ఖ%-14 బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన యోగిత 2026 జనవరి నెల 13 నుంచి 17ల తేదీలలో జార?ండ్ లోని రాంచీ పట్టణంలో జరగబోయేటటువంటి జాతీయ స్థాయి చదరంగం %×%-14 బాలికల విభాగంలో పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుంది. జాతీయ స్థాయి పోటీలకు కోదాడ లాంటి చిన్న పట్టణ విద్యార్థి భూక్యా యోగిత ఎంపికవటం చాలా సంతోషంగా ఉందని తేజ విద్యాలయ ప్రిన్సిపల్ రమాదేవి , డైరెక్టర్ సోమిరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. పాఠశాలలో 3వ తరగతి నుంచి చదరంగంను ఒక పాఠ్యాంశంగా బోధించడం మంచి ఫలితాలను ఇచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. యోగిత 3వ తరగతి నుంచి తేజ విద్యాలయలో హస్టల్ లో ఉండి చదువుకుంటున్నది.విద్యార్థులకు గత 5 సంవత్సరాలుగా చదరంగంలో శిక్షణ ఇస్తున్న కొండా నరసింహారావు మరియు జాతీయ స్థాయికి ఎంపికైన చిన్నారి భుక్య యోగితను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

## బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి పిలుపు




హాలియా, డిసెంబర్ 9 జనంసాక్షి: నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండల-గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి పిలుపునిచ్చారు.అనుముల మండలం మాదారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చెన్ను సౌజన్య చిన్న శివారెడ్డి ఎడవెల్లి విజయేందర్ రెడ్డి మాజీ ఆప్కాబ్ చైర్మన్ తో కలిసి ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, గ్రామ అభివృద్ధికి ఐకమత్యం అత్యవసరమని, బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు అల్లిపెద్ది రాజు యాదవ్, సుమతి పురుషోత్తం, హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ మున్నా, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్ము సైదులు యాదవ్, నాయకులు షేక్ జానీ, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనంసాక్షి

## శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఐపీఎస్ వసుంధర

**మధిర, డిసెంబర్ 9 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కల్లూరు ఐపీఎస్ వసుంధర యాదవ్ కోరారు. మంగళవారం మధిర మండల%శీ% దెందుకూరు గ్రామంలో మధిర రూరల్ సిఐ డి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని ప్రలోభాలకు ఒత్తిడిలకు లోను కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాల నిర్వహించు కోవాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ.50 వేల కు మించి నగదు ను వెంట తీసుకు రాకూడదని, ప్రచార సందర్భంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు.పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాలలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని ఇందుకోసం అధికారులు పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని ఐపిఎస్ఐ వారు కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.









## హాలియాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

### దీక్ష విజయ్ దివస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కార్యక్రమ నిర్వహణ

**హాలియా, డిసెంబర్ 9 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక ఘట్టంగా నిలిచిన 2009 దీక్షను స్మరించుకుంటూ దీక్ష విజయ్ దివస్ సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో తెలంగాణ కోసం కెసిఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి పి.చిదంబరం తెలంగాణపై చేసిన ప్రకటన గుర్తుచేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోల్ తండా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి):** మండల పరిధిలోని గోల్ తాండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు .కాంగ్రెస్ పార్లమెంటరి పార్టీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. అనంతరం నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం సోనియాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాణోత్ అనిల్ కుమార్, సయ్యద్ మదర్, డీలర్. షేక్.కరీం, సయ్యద్. ఇమాం, రాజేష్, షేక్.నజీర్ . షేక్.అజీమ్.రమేష్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మధిర, డిసెంబర్ 09 (జనంసాక్షి)** ఏఐసీసీ ముఖ్య నాయకురాలు ఎంపి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టి కార్యాలయం లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కేక్ కట్ చేసివేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీకి అండగా, దేశ ప్రజాస్వామ్య విలువలకు అచంచల కట్టుబాటుతో సేవలందిస్తున్న భారత రాజకీయాలలో అత్యున్నత స్థానాన్ని సంపాదించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ దేశ ఏకత, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆమె నాయకత్వం అనేక తరాలకు ప్రేరణగా నిలిచింది. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆమె చూపిన దూరదృష్టి దేశ రాజకీయాలను మారుస్తూ వచ్చింది. శ సోనియా గాంధీ గారి 78వ జన్మదిన సందర్భంగా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా వద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, చేకూరి నాగార్జున డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, నాగ బోయిన రామారావు, బండారి నరసింహారావు, మైలవరపు చక్రి, నూర్ మొహమ్మద్, దూదేకుల జానీ, ఈశ్వర్, అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.



## ఘనంగా విజయ్ దివస్ కార్యక్రమం

మధిర, డిసెంబర్ 09 (జనంసాక్షి): మధిర పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పీ చైర్పర్సన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ దీక్ష తెలంగాణ రాష్ట్ర అవతరణ కొరకు నాంది పలికిన సఫల దీక్ష ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజు తెలంగాణ ప్రజల ఆత్మవిశ్వాసం ఆకాశాన్ని అందిన రోజు విజయ్ దివస్ పేర్కొన్నారు. కెసిఆర్ గతెలంగాణ కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితంగా ఆ నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణను ప్రకటించిందన్నారు.విజయ్ దివస్ సందర్భంగా మధిర పట్టణంలో పార్టీ కార్యాలయం వద్ద నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు బెలూన్లతో ఘనంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి తదనంతరం మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి బెలూన్లను ఎగరవేసి ఆనాటి విజయోత్సవాన్ని బిఆర్ఎస్ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల కమల రాజు గారితో పాటుగా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వైవిఅప్పారావు, మధిర శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు మధిర పట్టణ బిఆర్ఎస్ నాయకులు డోకుపర్తి సత్యంబాబు సూర్యదేవర శ్రీనివాసరావు భువనగిరి నారాయణరావు కపిలవాయి జగన్మోహన్రావుఆళ్ల నాగబాబు షేక్ ఖాదర్ పరిశ శ్రీనివాసరావు చీదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు అబ్దుల్ ఖురేషి దిల్ వేల్పుల శివ పుట్టినరోజు షేక్ సైద ఆరుద్ర కొండ ఓరుగంటి విజయ్ బుద్ధుల బాబురావు మన్నెం శ్రీను లంకమల్ల నాగేశ్వరరావు వీరంశెట్టి సీతారామయ్య బెజ్జం కిరణ్ గుండాల సర్వయ్య వేల్పుల శ్రీనివాసరావు పంబి సత్యనారాయణ జల్లా ప్రవీణ్ చీమల పుల్లయ్య షేక్ మౌలాలి జల్లా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## బీజాల లక్ష్మయ్య ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ

### కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి రూరల్, డిసెంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచిన రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాకారానికి తొలి అడుగు పడ్డ చారిత్రక రోజు. భువనగిరి మండలం లోని చీమల కొండురు గ్రామం లో బీజాల లక్ష్మయ్య ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమం లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , భువనగిరి సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేష్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమస రమేష్ గౌడ్ , చందుపట్ల రాజేశ్వర్ రావు ,కటిక జంగయ్య ,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్,దండబోయిన బాలరాజు యాదవ్,పల్లపాటే రవి కుమార్,మోతే మనోహర్, మిర్యాల శేషు,నాగారం నరేష్, పాదరాజు సాయి, మచ్చ శివ, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామ ప్రజలు ఆశీర్వదించండి..

# అభివృద్ధి చేస్తా..



### బీఆర్ఎస్,బిజెపి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి

**రామన్నపేట,డిసెంబర్ 9 (జనంసాక్షి):** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని బిజెపి,బీఆర్ఎస్ బలపరిచిన ఇండి పెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సేవ చేసే అవకాశాన్ని తనకు కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామం లోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, పున్న దశరత, రాపోలు విశ్వనాథం, అప్పం వెంకటేష్, పగుడాల లక్ష్మి, సింగం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ చొరవతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు..

**కోదాడ,( జనంసాక్షి):** తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన దీరవనిత సోనియా గాంధీ అని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చినప్పటికీ పదవిని త్యాగం చేసిన మహనీయురాలని అన్నారు. సోనియాగాంధీ చొరవతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని గుర్తు చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బషీర్, మునావర్, కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షఫీ, కట్టే బోయిన శ్రీను, సూర్యనారాయణ,అజీమ్, రమేష్, రవి నాయక్ మదర్, దేవమణి బాజన్ శమీ గంధం పాండు సత్యనారాయణ సైదిబాబు, జనార్ధన్ పుల్లయ్య శైలజ బాబా దాసు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచార హోరు



గుర్తుల కేటాయింపు పూర్తి కావడంతో ఈనెల 9వ తేదీ నుంచి ప్రచారం ప్రారంభించగా 15వ తేదీన పోలింగ్ నాటికి వారంలోపే ప్రచారం పూర్తి చేసుకోవాలి. అందులో 44 గంటల ముందే ప్రచార హోరును నిలిపేయాల్సి ఉంటుంది. అతి తక్కువ సమయం వారంలోపే వ్యవధి ఉంది. వారికి కేటాయించిన గుర్తులతో కరపత్రాలు, వాల్ పోస్టర్లు ముద్రించుకొని ఓటర్ల వద్దకు వెళ్లేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేసుకుంటున్నారు. ఏ రోజు కూడా సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రచారంలో దూసుకెళ్లాలని చూస్తున్నారు. నేటి నుంచి మొదలయ్యే ఎన్నికల ప్రచార వేడి అన్ని పంచాయతీల్లో మూడో విడత ప్రచారం పూర్తయ్యే అభ్యర్థులు డిసెంబర్ 17 వరకు హోరు సాగనుంది. సర్పంచ్, వార్డు సభ్యుడికి వేర్వేరు గుర్తులు కేటాయించారు. దీంతో ఎవరి ప్రచారం వారికే సరిపోతుంది. పంచాయతీలో ఉన్న వార్డుల వారీగా వార్డు సభ్యుడి అభ్యర్థితోపాటు ప్రచారం చేయాల్సిన బాధ్యత సర్పంచ్ అభ్యర్థులపై పడనుంది. పార్టీ పరంగా మద్దతు ఉన్న వార్డు సభ్యులకు అవసరమైన ఖర్చులు కూడా సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులపైనే పడుతుంది. ఒక్కో వార్డుకు రూ.50వేల నుంచి రెండు లక్ష వరకు ఖర్చు తప్పేలా లేదని పోటీలో ఉన్న అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. గుంపులు, గుంపులుగా తిప్పుకోకుంటే తాము ఎక్కడ వెనుకబడ్డామోనన్న ప్రచారం మొదలవుతుందన్న బెంగ అభ్యర్థులను పట్టి పీడిస్తోంది. దీంతో వెంట వచ్చే వారికి మందు ముక్క నోటు అన్ని చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచ్ అభ్యర్థులపై పడింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చుల లెక్కలను పక్కాగా ఎన్నికల పరిశీలకులకు అందించాలి లేనిపక్షంలో బ్లాక్ లిస్ట్ లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అభ్యర్థులు ఖర్చుల లెక్కల వివరాలు, బిల్లులు, ఓచర్లతోసహా సమర్పించాల్సి ఉంటుంది. బరిలో ఉన్న అభ్యర్థులు గెలుపు, ఓటములకు సంబంధం లేకుండా పోటీ చేసే ప్రతి అభ్యర్థి లెక్కలు పూర్తి ఆధారాలతో చూపాలి. లేదంటే వేటు పడే ప్రమాదం ఉందని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మూడవ విడత ఎన్నికలు జరిగే చింతలపాలెం, గరిడేపల్లి, హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు మండలాలలో విధులు నిర్వహించేందుకు నియమించబడిన ఉద్యోగులు ఈనెల 10,12,13,15 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలకు నియమించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉపయోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

### సోమ్లాతండా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రజిత



**నూతనకల్ డిసెంబర్ 9,( జనంసాక్షి)** గ్రామ ప్రజలు మా కత్తెర గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే గతంలో గ్రామంలో ఎప్పుడు జరగని అభివృద్ధి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రజిత అన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను చదువుకొన్న మేము ఈ గ్రామంలో విద్య వైద్యం సామాజిక సేవ, మంచినీటి వసతులు మౌలిక వసతులు గ్రామంలో కల్పిస్తానని అన్నారు, సోమల తండా గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు, యువతి యువకులకు విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

### జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 09,( జనంసాక్షి)** యాదవులంతా ఐకమత్యంగా ఉండి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసిన ఆయనను మిర్యాలగూడ యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు మెండే యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా ఐకమత్యంగా ఉండి విద్య, రాజకీయ, ఆర్థిక రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. మిర్యాలగూడ యాదవ సంఘం నాయకులను అభినందించారు, ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చింతలచెరువు లింగయ్య యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, , సర్నాల వెంకన్న యాదవ్,చేగొండి మురళీ యాదవ్,కొర్రపిడత లింగరాజు యాదవ్,దారం మల్లేష్ యాదవ్,కంచు గట్ల లింగయ్య యాదవ్ , పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్,డాక్టర్ రమాదేవి యాదవ్ లు పాల్గొన్నారు.





### బిజెపి బలపరిచిన సర్పంచి అభ్యర్థి నల్లమాసు రాజయ్య గౌడ్ ను

## అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### జిల్లా ఇంచార్జ్ పాశం భాస్కర్

**భువనగిరి రూరల్, డిసెంబర్ 9(జనం సాక్షి)** భువనగిరి మండల పరిధిలోని బండ సోమవారం గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచి అభ్యర్థి నల్లమాసు రాజయ్య గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బండ సోమవారం గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్చార్జ్ పాశం భాస్కర్ , మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి , మండల ఇన్చార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ , నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , నల్ల మాస వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, క్యాసాని శ్రీనివాస్ యాదవ్, మట్ట ఆంజనేయులు గౌడ్, బూత్ అధ్యక్షులు రవికుమార్, భువనగిరి సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ఘనంగా 'విజయ్ దివాస్' వేడుకలు

**౦ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ౦ తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం ౦ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన నల్లమోతు భాస్కర్ రావు**







**మిర్యాలగూడ డిసెంబర్ 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీ- 'విజయ్ దివాస్' ను నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశా నిర్దేశం మేరకు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయిన రోజు అని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివాస్'ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకుంటున్నామని అన్నారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని అన్నారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్ త్యాగం.. ఆయన చేసిన పోరాట ఫలితమే నేటి తెలంగాణ అని అభివర్ణించారు. నా శవం మీద తెలంగాణ జెండా కప్పండని ప్రాణ త్యాగానికి తెగించి పోరాడిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం, కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ రెడ్డి అంటే వెన్నుపోటు, రేవంత్ అంటే ద్రోహం అని అన్నారు. సమైక్యవాదుల బాటలో నడుస్తూ రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు రేవంత్ రెడ్డికి లేదు, అది పోరాటంలో పుట్టిన భావోద్వేగం. నాడు ఉద్యమకారులపై తుపాకీ పట్టుకున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి.. నేడు తల్లి విగ్రహాన్ని మారుస్తున్నారు.అమెరికాలో మన బిడ్డలను జైల్లో వేసిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతావా? ఇది భారతీయులను అవమానించడమే అని ఆరోపించారు. నాడు తెలంగాణ వెనుకబడ్డది కాదు వెనుకబడేయబడ్డది.. నేడు రేవంత్ పాలనలో మళ్లీ వెనుకబాటుకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అని చెప్పారు. రేవంత్ సృష్టించినది నకిలీ తల్లి, ఆ తల్లి చేతిలో నుండి మన సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మను తీసేసిన దుర్మార్గుడు రేవంత్ అని విమర్శించారు. జై తెలంగాణ అనని, ఉద్యమంలో జైలుకు వెళ్ళని రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు లేదు. ఎన్నికల ముందు తలరాతలు మారుస్తానని చెప్పి, ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నాడు. రేవంత్ చేసింది శూన్యం.. ఎరువుల కొరత తెచ్చాడు, విత్తనాల ధరలు పెంచాడు, కరెంటు కోతలు తెచ్చాడు, రైతుబంధు ఎగ్గొట్టాడు. రైతు బీమా డబ్బులు కూడా కట్టకుండా రైతులను గోస పెడుతున్నాడు. కాకతీయ తోరణాన్ని, చార్మినార్ ను చిహ్నం నుంచి తొలగిస్తానంటాడు. రవీంద్ర భారతి కంటే రామోజీ ఫిలిం సిటీ గొప్పదని మాట్లాడి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడు.కాళోజీ, దాశరథి, గద్దర్ లను చిన్నచేసి మాట్లాడుతున్నాడు. అమెరికాలో మన తెలుగు పిల్లలకు బేడీలు వేసి జైల్లో పెట్టిన ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు పెడతాడట. పన్నులు పెంచి, వీసాలు కఠినం చేసి భారతీయులను ఇబ్బంది పెడుతున్న ట్రంప్ పేరు పెట్టడం అంటే భారతీయులను అవమానించడమే. డిసెంబర్ 9న తెలంగాణ ఇస్తామని ప్రకటించి, ఆ తర్వాత వెనక్కి తీసుకున్న సోనియా గాంధీని నాడు బలి దేవత అన్నది రేవంత్ రెడ్డే. ఇప్పుడు ఆ సోనియా గాంధీకి గుడి కడతామంటున్నాడు. నాడు తెలంగాణ వెనక్కి తీసుకున్నప్పుడు మన యువకులు బలిదానాలు చేసుకున్నారు. పదవులే కాదు ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్. కేసీఆర్ పోరాటం వల్ల, తెలంగాణ రావడం వల్లే నేడు 24 గంటల కరెంటు, ఇంటింటికి నీళ్ళు, కోటి ఎకరాల మాగాణి సాధ్యమైంది. తలసరి ఆదాయంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అందరూ బిజీగా ఉన్నందున, గ్రామాల్లో కాకుండా కేవలం నియోజకవర్గ కేంద్రాల్లో మాత్రమే ఈ కార్యక్రమాలను నిర్వహించుకున్నామని భాస్కర్ రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పి కో- ఆప్షన్ మెంబర్ ఎండీ మోసిన్ అలీ, అన్నభీమోజు నాగార్జున చారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మగ్దుం పాషా,ఇలియాస్ ఖాన్, మాజీద్, బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు షెహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి షోయబ్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, జీడీఆర్ జాని, పాలుట్ల బాబయ్య, సాధినేని శ్రీనివాస్ రావు,బల్లెం అయోధ్య, తిరుమలగిరి వజ్రం,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చిరంజీవి, పశ్యా శ్రీనివాస రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్,ఎల్గుబెల్లి నాగరాజు, పల్నాటి జానకి రెడ్డి, రేడబోతు సంతోష్ రెడ్డి,సుంకోజు మురళి చారు,షేక్.ఫయాజ్, ఆసిఫ్, సందేశ్ అంజన్ రాజు, రమావాత్ చంటి నాయక్, తిరందాస్ విష్ణు, ఐల వెంకన్న గౌడ్, కోల నాగరాజు, నరేష్, బంటు నాగయ్య,వడ్డేపల్లి శ్రీనివాస్, మండలోజు సైదాచారి,ప్రకాష్ నగర్ శ్రీను, మన్నెం శ్రీనివాస రెడ్డి,పట్టెం శ్రీనివాస రావు, గంటా శ్రావణ్ రెడ్డి,సక్రాం నాయక్,యాదగిరి,యర్రమళ్ళ దినేష్, సిరసనగండ్ల ఈశ్వరా చారి,రేపాల అనంత రెడ్డి, పద్మశెట్టి కోటేశ్వర రావు,పందిరి వేణు,కొమ్మన పట్టాభిరాం, మొండికత్తి లింగన్న, గంగుల భిక్షం యాదవ్,షేక్ చాంద్ పాషా, అసిం, దోనేటి సైదులు, షేక్ మస్తాన్,నూనె రవికుమార్, గౌటే కనకయ్య,దైద వెంకటేష్,కోల రామస్వామి,నేరెళ్ళ శివ,దుర్గయ్య,హబీబ్, వాజీద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, నాగరాజు,నర్ర ముకేష్, చిమట శ్రీనివాస్,నాంపల్లి యేసు, ఉపేందర్, తండు మహేష్ గౌడ్, మరియు మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక

**అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం**

**భువనగిరి, డిసెంబర్ 9(జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో 17సంవత్సరాలలోపు 1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.




# రామకృష్ణాపురం గుండెల్లో సుభద్రమ్మ పేరు

**ప్రజల ఆశీర్వాదంగా వినిపిస్తున్న విజయ స్వరం : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు**

**చింతకాని, డిసెంబర్ 09 (జనంసాక్షి):**
చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామం లో కురుగుంట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కురుగుంట్ల సుభద్రమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు బిఆర్ఎస్ పార్టీ చేసిన భారీ ర్యాలీ లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామం ప్రజల ఊసుల్లో, వారి కళ్లల్లో, వారి నడకల్లో ఒకే మాట వినిపిస్తోంది అని ఈసారి రామకృష్ణాపురం విజయం సుభద్రమ్మ అని ఈ గ్రామం గుండెను ఎవరు మార్చలేరు అని . సుభద్రమ్మ విజయం ఖాయం ఇది ప్రజల ప్రేమతో వచ్చిన తీర్పు అని గట్టిగా చెప్పారు. నడిచే రోడ్డు కూడా సైదా రెడ్డి చేసినదే. నీళ్ళు వచ్చే పంచాయతీ వన్నీ ఆయనదే. సేవ చేసిన వారి పేరును ఎవరూ మార్చలేరు అని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థిని కురుగుంట్ల సుభద్రమ్మ కన్నీళ్లతో చెప్పిన మాట సుభద్రమ్మ మాట్లాడుతుంటే కొందరు మహిళలు ఆమె చేతిని పట్టుకుని భావోద్వేగంతో నిలబడిపోయారు. "నా భర్త చేసిన సేవలు%ో% నా కుమారుడు చేసిన కష్టం%ో% ఇవన్నీ మీరు గుర్తు పెట్టుకున్న తీరు నా హృదయాన్ని నిండా కదిలించుతోంది.



మీ ఒక్కో ఓటు మా కుటుంబంపై ఉన్న ప్రేమకు గుర్తు" అని ఆమె కన్నీటి గళంతో చెప్పారు. ఆమె మాటలు అక్కడున్న పెద్దలు, మహిళలు వినగానే "అమ్మా%ో% నువ్వే గెలవాలి" అని పలువురు చేతులు ఎత్తి ఆశీర్వదించారు.మాజీ జెడ్పీ చైర్పర్సన్ కమల్‌రాజు మాట్లాడుతూ రవీందర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు మరచిపోలేరు. ఆయన ఇంటి తలుపు ఎవరికీ మూసుకోలేదు. అదే నమ్మకం ఈరోజు సుభద్రమ్మ విజయంగా మారబోతోంది" అని అన్నారు. గ్రామ అధ్యక్షుడు పిన్నెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఊరి మంచి కోసం ఒకటిగా నిలవాలి అని మన గ్రామంలో కులం కాదు,పార్టీ కాదు, సేవ చేసినవారి పేరే గెలుస్తుంది అని అందుకే ఈసారి సుభద్రమ్మకు ప్రజల నుంచి వస్తున్న ప్రేమ అల్లకల్లోలం సృష్టిస్తోంది అని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కురుకుంట్ల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణవేణి, నాయకులు శెట్టి మోహన్ రావు, శెట్టి శ్రీకాంత్, శెట్టి సతీష్, కొల్లిపాక వీరబాబు, పోతురాజు ఉపేందర్, పోతురాజు యాదగిరి, గుంటి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం ప్రచారంతో కాంగ్రెస్ అభ్యర్థుల్లో జోష్

- గ్రామాల సమగ్ర అభివృద్ధికే కాంగ్రెస్ ప్రాధాన్యం
- ఇందిరమ్మ రాజ్యంతోనే గ్రామాల పురోగతి సాధ్యం
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 9 (జనం సాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమైక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పాల్గొన్న ప్రచారంతో అభ్యర్థులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ ప్రచార కార్యక్రమంలో జలాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శాపాక శంకర్, మెహర్‌నగర్ గ్రామ అభ్యర్థి ఆకుల శ్రీలత మధుసూదన్, బీమనపల్లి గ్రామ అభ్యర్థి కంటే భవానీ లింగస్వామి, కనుముక్కుల గ్రామ అభ్యర్థి చుక్క శోభాశంకర్, దంతూరు గ్రామ అభ్యర్థి గోరుగంటి సువర్ణ రవీందర్, జిబ్లాక్‌పల్లి గ్రామ అభ్యర్థి ఆర్ల సుజాత ఐలయ్య, వంకమామిడి గ్రామ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్, ధర్మారెడ్డిపల్లి గ్రామ అభ్యర్థి సురివి వెంకటేశం, గౌస్‌కొండ ముసుకుంట్ల గ్రామ అభ్యర్థి నరేష్ గౌడ్, రామ లింగంపల్లి గ్రామ అభ్యర్థి మండల అరుణ నరసింహ, ఇంద్రియాల గ్రామ అభ్యర్థి గుగులోతు మహిపాల్ నాయక్, పెద్ద రావులపల్లి గ్రామ అభ్యర్థి మోటే బాలకృష్ణ, కాప్రాయిపల్లి గ్రామ అభ్యర్థి మక్తల సైదమ్మ గోవర్ధన్ గౌడ్, జూలూరు గ్రామ అభ్యర్థి కాసుల అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు రేషన్ కార్డులు కూడా సరిగా అందించలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు వంటి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని పేర్కొంటూ, కాంగ్రెస్ పాలనలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, గ్రామ శాఖ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ డెమోక్రసీకి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**గుండాల, డిసెంబరు ,9(జనంసాక్షి)**
గుండాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో న్యూ డెమోక్రసీ పార్టీకి గుండాల మండలం బిఆర్ఎస్ పార్టీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో న్యూ డెమోక్రసీ సర్పంచ్ అభ్యర్థి కోరం సీతారాములు మాట్లాడుతూ రెండోసారి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ కి ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసం పాపారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి టి రాము, సయ్యద్ అజ్జు, పొంబోయిన సుధాకర్, పొంబోయిన హరినాథ్, సుదర్శన్, రమేష్, ఈసం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన 22 మంది సర్పంచులు

**హుజూర్ నగర్ (జనంసాక్షి) :**
హుజూర్ నగర్ నియోజక వర్గంలో ఏడు మండలంలో 22 మంది గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతల పాలెం మండలంలో (ఒకటి ఏకగ్రీవం) (1)శోభనాద్రి గూడెం.అమెర వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు మండలంలో(మూడు ఏకగ్రీవ) (1)కందిబండ.గాయం గోపిరెడ్డి, (2 )వెంకట రామ్ పురం.. బెత రాంరెడ్డి, (3)మంగలికుంట తండా.. మఠంపల్లి మండలంలో (మూడు ఏకగ్రీవ)(1) కృష్ణ తండ, బానోతో రమా దేవి,(2)మట్టపల్లి..రామి శెట్టి విజయ శాంతి, (3)బడవతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భులయ చిరంజీవి, హుజూర్నగర్ మండలంలో (ఒకటి ఏకగ్రీవ) (1)అంజలిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గోలి శ్రీనివాస్, పాలక వీడు, మండలంలో (మూడు ఏకగ్రీవం) (1) గుడుగుండ్లపాలెం.. మునగాల వరలక్ష్మీ,(2)మీగడంపాడు తండా. భూక్యా చందు(,3)హనుమయ్య గూడెం.బాణావత్ మంగమ్మ, నేరేడుచర్ల మండలంలో(మూడు ఏకగ్రీవం)(1).పులగం బండ తండా.బానోతు మంగ, (2)పత్తేపురం..ఎదుల సుజాత,(3) బూర్గుల తండా..మలోత్ నాగు నాయక్.. గరిడేపల్లి మండలంలో (8 ఏకగ్రీవం) (1)అబ్బిరెడ్డిగూడెం.ఎడవెల్లి కమలమ్మ, (2) వెంకటరామ్ పురం. కిసరి వెంకట రమణ బుచ్చి బాబు, (3) మంగాపురం.. బత్తిని నాగలక్ష్మి, (4) మర్రికుంట.కరణం బద్రయ్య, (5) కోదండ రామాపురం.కల్వపల్లి. సంద్రపొంగు బజారమ్మ, (6)రాయినిగూడెం. గుండు రామంజి, (7) లక్ష్మీపురం.కుసుమ నర్స్ రెడ్డి.అత్యధికంగా గరిడేపల్లి మండలంలో 8 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# శిరసువాడ బుగ్గమ్మ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పి.ఏ.పల్లి,డిసెంబర్ 09(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండల కేంద్రానికి చెందిన శిరసువాడ బుగ్గమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం పి.ఏ.పల్లి గ్రామంలో బుగ్గమ్మ దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని ప్రార్ధించారు.బుగ్గమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గురి వల్లపు రెడ్డి,రేటీనేని ముత్యపు రావు,బొడ్డుపల్లి మహేందర్,తోటకూరి పరమేష్ యాదవ్,ఎర్ర యాదగిరి,గణపురం శంకర్,అనిల్,పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### రామ రామ..కృష్ణ కృష్ణ... హరి హరి..

# వీరి జోరు పోరులో విజేతెవరో...!

**భద్రాచలం డిసెంబర్ 09 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- రామ రామ.. కృష్ణ కృష్ణ... హరి హరి... వీరి ముగ్గురి జోరు పోరులో గెలుపు ఎవరిని వరించి విజేతను చేస్తుందోనని భద్రాచల పట్టణ ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణ, తెలుగుదేశం, జనసేన బలపరిచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థి బానావత్ హరిశ్చంద్ర నాయక్ లలో విజేతను నిర్ణయించడానికి మరో కొద్ది గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగి దశాబ్దం కాలానికి పైగా కాగా తిరిగి నేడు జరుగుతున్న ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. స్థానికులలో సర్పంచి పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు అందరికీ పరిచయం కలిగిన వ్యక్తులే అయినప్పటికీ గెలుపు ఎవరిని వరిస్తుందోనని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. లక్ష మంది జనాభాలో 48 వేల మంది ఓటర్లు ఉన్నప్పటికీ గెలుపుకు వన్ బై థర్డ్ వంతు ఓట్లు వచ్చినవాళ్లు విజేతగా నిలవడం ఖాయం. కాగా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో వారు ముందున్నప్పటికీ స్థానికంగా కొందరు ప్రచారానికి వారి వెన్నంటే ఉండి మద్దతు పలుకుతుండగా మరికొందరు మిగిలిన అభ్యర్థులకు సైతం ముందుండి ప్రచారం చేస్తూ ఇంకొందరు తెరచాటుగా ప్రత్యర్థి పార్టీలకు మద్దతు పలకడం కనిపిస్తుంది. ఇదిలా ఉండగా ప్రచారమాధ్యమాలను ఉపయోగించుకోవడంలో ప్రధాన పార్టీలు విఫలమైనప్పటికీ సోషల్ మీడియాలలో మాత్రం ముందుంటే విజయానికి చేరువవుతామని తమ తమ గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి ప్రచారాలు ముగిసిపోవడం తో తెరచాటు బేరసారాలు వార్డులలోని నాయకులను ప్రలోభాలకు తెర లేపుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే కార్యక్రమంలో ఎవరికి వారు నిమగ్నమై ఉనట్టు సమాచారం. కాగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటలో తమ తమ వంతు కర్తవ్య నిర్వహణలో నిమగ్నమయ్యారు. ఇది ఇలా ఉండగా వార్డు సభ్యుల పోటీలలో ఉన్నది మాత్రం స్థానికంగా అందరికీ పరిచయం ఉన్న వ్యక్తులకే తాము ఓటు వేస్తామని కొందరు బహిరంగంగానే చెప్పటం కొసమెరుపు. నాడు జరిగిన స్థానిక ఎన్నికల అనంతరం నేడు జరిగే ఎన్నికల్లో పూర్తిగా రాజకీయ స్వరూపం మారినప్పటికీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ నుంచి ప్రచారం వరకు అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారం చేశారు. ఏది ఏమైనా ఓటర్ల నాడి తెలుసుకోవాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాల్సిందే...





# ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి

## టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**టేకులపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో నిర్వహిస్తున్న పంచాయితీ ఎన్నికలు మూడు విడతలలలో జరుగుతుందని,ఈ మూడు విడతలలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని అన్నారు.మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తారీకున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటేవిరామం లేకుండా నిర్విరామంగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు విడతలలో ఎన్నికల విధులకు విరామం లేకుండా రోజు విడిచి రోజు విధులు నిర్వహించడం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి విడతకు వేరువేరు ప్రాంతాలలో విధులు నిర్వహించడం తీవ్ర ఒత్తిడికి గురి కావడం, ప్రయాణాలతో అలసిపోవడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు 12,15 తేదీలలో మళ్లీ పాఠశాల విధులకు హాజరవ్వడమంటే ఇబ్బందు లకు గురి కావడం, ఆరోగ్య సమస్యలు తలెత్తుతా యన్నారు.ఎలక్షన్ డ్యూటీ అంటేనే ఒత్తిడితో కూడుకుందని అందులో మూడు ఫేజ్ లలో డ్యూటీ పడ్డ వారి పరిస్థితి వర్ణనాతీతం అని అన్నారు. మూడు ఫేజ్ లలో ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండు రోజులు అనగా 12,15 తారీకులలో సెలవు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్) రాష్ట్ర శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఎన్నికలకు ప్రశాంత వాతావరణం కల్పిద్దాం

## రాజకీయ నాయకులకు సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ ఐ రాజేందర్ సూచన



**టేకులపల్లి,డిసెంబర్ 9(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణన్ని కల్పించి స్వేచ్ఛగా ఓటు ప్రజలు వినియోగించు కునేలా అన్ని రాజకీయ పార్టీలు సహక రించాలని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారయణ, టేకులపల్లి ఎస్ ఐ ఏ రాజేందర్ కోరారు.ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం సుక్కల బోడులో తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్త లతో సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ మాట్లా డారు. ఎన్నికల సమయం లో ఎటు వంటి అవాంఛ్నీయ సంఘటన లకు తావులేకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. సోషల్ మీడియాలో పార్టీలను గానీ, వ్యక్తులను గానీ కించపరిచే విధంగా పోస్ట్ చేయకూడదని సూచనలు చేశారు. గ్రామీణ స్థాయి నుండి మం డల స్థాయి వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.?పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించు కోవాలని సూచించారు. సమస్యాత్మక అంశాలపై పోలీసులు నిఘా ఉంచారని,అందరూ బాధ్యత యుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలు పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాజన్న సహకారంతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గిరి కరుణాకర్ గౌడ్



**చండూరు డిసెంబర్ 9(జనంసాక్షి)** కొండాపురం గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఆశీర్వదిస్తే నాయకుడిగా కాదు ప్రజల సేవకుడిగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కొండాపురం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గిరి కరుణాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే గ్రామ అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే గొప్ప లక్ష్యంతో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామ అభివృద్ధి తమ లక్ష్యంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలోని ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీ.టీ.సీ చేపూరి యాదయ్య, బైరుకొండ సైదులు, నరసింహ, శ్రీశైలం,కొమరయ్య,సంజీవ బరిగల వెంకటేశం, బోయపల్లి అంజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరుపుకోవాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 09 (జనంసాక్షి):** ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో రూరల్ మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని రామ్ లీలా ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు.గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు.అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరిం చాలని అన్నారు. కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఎంఆర్వో రామ్ ప్రసాద్, ఎంపిడివో రవికుమార్, శ్రీనివాస్ రావు, సిఐ రాజు పాల్గొన్నారు.

# రామన్నపేట సర్పంచ్ గా గెలిపించండి : అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**రామన్నపేట, డిసెంబర్ 9 (జనంసాక్షి):** రామన్నపేట గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించండి. మీ గ్రామ సేవకుడిగా మీ కుటుంబంలోని బిడ్డగా అందరికీ అండగా ఉంటూ పనిచేస్తానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ అన్నారు. మంగళవారం రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నుండి క్రిస్టియన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి ఓటర్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు.. గ్రామ అభివృద్దే తన ధ్యేయమని, ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, కొమ్ము నాగరాజు గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య, సిహెచ్ మల్లేష్, ఊట్కూరి కృష్ణ, రమేష్, ఐలాపురం నరసింహ, శంకర్, పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు నివాళులు అర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, డిసెంబర్ 9(జనంసాక్షి)** విజయ దివస్ సందర్భంగా బి ఆర్ ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చౌరస్తా నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు అని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అప్పటి ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటింప చేసుకొని విజయం సాధించిన సందర్భంగా ఈ రోజున విజయ్ దివస్ గా చేసుకుంటున్నామని అదేవిధంగా ఈ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులందరినీ స్మరించుకొని వారికి నివాళులర్పించడం మన బాధ్యత అని అన్నారు.

# ఆదరించండి గ్రామ అభివృద్దే నా లక్ష్యం

○గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
○బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాగిరు నర్మద సత్యనారాయణ



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి): స్థానిక ఎన్నికల్లో ఓటర్లు అత్యధిక మెజారిటీతో తనను ఆశీర్వదిస్తే గ్రామ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని కప్రాయపల్లి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాగిరు నర్మద సత్యనారాయణ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు పండించిన ధాన్యం అమ్ముకునేందుకు శాశ్వత వడ్ల మార్కెట్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని వెంటనే శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, గ్రామంలో పరిశుభ్రత పెంపు వంటి పనులను చేపడతామని తెలిపారు. యువతకు క్రీడా వసతులు, మహిళలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ సమగ్ర అభివ ృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, కప్రాయపల్లి అభివృద్ధి కోసం తనను సర్పంచ్‌గా గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరారు.

# గ్రామాభివృద్ధే నా లక్ష్యం

○మౌలిక వసతుల బలోపేతమే నా ధ్యేయం
○విద్య, మౌలిక సదుపాయాలతో గ్రామాన్ని ముందుకు నడిపిస్తా
○ సర్పంచ్ అభ్యర్థి పకీరు ఇందిరా సుధాకర్ రెడ్డి



పోచంపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి): స్థానిక ఎన్నికల్లో ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని టీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పకీరు ఇందిరా సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని దేవాలయాల్లో ప్రతిరోజూ ధూప–దీప–నైవేద్యాలు సమర్పించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే యువత, నిరుద్యోగులు, విద్యార్థుల అవసరాలను ద ృష్టిలో ఉంచు కుని వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధిం చిన పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో ఉంచి విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పాఠశాల అభివ ృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, విద్యార్థులు అధిక సంఖ్యలో చదువుకోవడానికి అనువైన వాతావరణం కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పాటు వివిధ దాతల సహకారంతో గ్రామాభివ ృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గతంలో సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామాభివ ృద్ధికి క ృషి చేశామని, ముఖ్యంగా పాఠశాల అభివ ృద్ధి, డ్రైనేజీలు, సీసీ రోడ్ల ఏర్పాటు కోసం ఎన్నో చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని గ్రామ ప్రజలను ఇందిరా సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

○నేలపట్ల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి: గంగాపురం వసంత నాగేష్ గౌడ్



చౌటుప్పల్ డిసెంబర్ 9 (జనంసాక్షి): నేలపట్ల గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగాపురం వసంత నాగేష్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలోని వీధుల్లో గ్రామ నాయకులు, కార్యకర్తలతో గంగాపురం వసంత నాగేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తూ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామం వెనుకబడిందని వాపోయారు.గ్రామం అభివ ృద్ధి చెందాలన్న, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల గ్రామంలో ప్రతి ఇంటికి వెళితే ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం దగ్గరికి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లలేరని గ్రామంలో ఏ రకంగా అయినా అభివ ృద్ధి చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు గ్రామ అభివ ృద్ధికి సంబంధించిన ఎన్నికలని, మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందనీ కావున పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివ ృద్ధిని సాధిస్తానని తెలిపారు. వారితో పాటు ప్రచారంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ తడక వెంకటేశం, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడెం రాములు, మద్దజు బాలచారి, బాలగోని నరసింహ, తడక ఆంజనేయులు, కొరగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్ త్యాగం

డిసెంబర్ 9 తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు

దేవరకొండ, డిసెంబర్ 09 (జనంసాక్షి) తెలంగాణ ఉద్యమం అంటేనే కేసీఆర్ త్యాగమని ఆయన చేసిన పోరాట ఫలితమే నేటి తెలంగాణ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో దీక్షా విజయ్ దివస్ సందరర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి, పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అని ఆయన తెలిపారు.నాడు కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లాడకపోతే డిసెంబర్ 9 ప్రకటన వచ్చేది కాదు. నేడు మనం చూస్తున్న జూన్ 2 ఆవిరాభ్ దినోత్సవం ఉండేది కాదు అని ఆయన తెలిపారు.కేసీఆర్ పోరాటం వల్ల, తెలంగాణ రావడం వల్లే నేడు 24 గంటల కరెంటు, ఇంటింటికి నీళ్ళు, కోటి ఎకరాల మాగాణి సాధ్యమైందని. తలసరి ఆదాయంలో, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచింది అని ఆయన అన్నారు. ప్రజల పక్షాన కేసీఆర్ మళ్ళీ పోరాటం చేస్తారు, కచ్చితంగా మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు అని ఆయన తెలిపారు.ఈ రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రలో సువర? అక్షరాలతో లిఖించబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి,గాజుల ఆంజనేయులు,రెటినేని ముత్యపు రావు, వేముల రాజు,మకాం చంద్రమౌళి, బొడ్డుపల్లి కృష?, తోటకూరి పరమేష్ యాదవ్, జనీబాబ, మదం రాములు, ఖాదర్ బాబా,పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్ బాబా,డాక్టర్ మొహమ్మద్ రిజ్వాన్, గందూరి లక్ష్మణ్,శ్రీను, గౌస్, షమీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవకురాలిగా పనిచేస్తా

జై కేసారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి



చౌటుప్పల్ డిసెంబర్ 9 (జనంసాక్షి) ఒక్కసారి గ్రామంలో గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం ఇస్తే గ్రామ సేవకురాలిగా పనిచేస్తూ గ్రామ అభివ ృద్ధి చేసి చూపిస్తానని జై కేసారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సమిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో సిపిఎం, బిజెపి మద్దతులతో భీఆర్ఎస్ బలపరిచిన సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వ ృద్ధాప్య పెన్షన్లు 4000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చింది లేదన్నారు. నిరుద్యోగ భ ృతి ఊసే లేదన్నారు. ఇక గ్రామపంచాయతీలకు అభివ ృద్ధి ఎక్కడ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు ప్రజలు మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు నేడు అసలు కనిపించడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రజలు ఆలోచించి గ్రామాలను అభివ ృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాల అభివ ృద్ధి కేవలం భీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని తెలిపారు. కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో సిపిఎం, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది... అందరిని ఆదుకుంటాం
- ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, మంచినీటి సమస్య, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అధిక నిధులు కేటాయిస్తాం
- గ్రామంలో గొప్పగా శివాలయం నిర్మిస్తా...
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


# రాజన్న మాటంటే శాసనం

# గ్రామం అభివృద్ధి చెందాలంటే

# నర్సిరెడ్డిని గెలిపించండి

## యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యత....

## నర్సిరెడ్డిని గెలిపించే బాధ్యత మీది



మర్రిగూడ, డిసెంబర్ 9 (జనం సాక్షి) :

యరగండ్లపల్లి గ్రామం అభివృద్ధి చెందాలంటే నర్సిరెడ్డిని గెలిపించాలని, గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా బాధ్యతని, నర్సిరెడ్డిని గెలిపించే బాధ్యత మీదని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యరగండ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, మంచినీటి సమస్య, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు అనేక అభివృద్ధికి నేనున్నానని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.. ప్రజా పాలన మనది, ప్రభుత్వం మనదని నిధులకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. పులిమామిడి నర్సిరెడ్డి పదవి లేకున్నా, ఇప్పటికే గ్రామానికి ఎన్నో సేవలు అందించారని, పదవి చేతిలో ఉంటే ఇంకా అభివృద్ధి చేస్తాడని అన్నారు.. మునుగోడు ప్రజల కోసం నా పదవికి రాజీనామా చేసిన మొండి వాడిని నేను, అలాంటిది నర్సిరెడ్డిని గెలిపిస్తే మిమల్ని మరిచిపోతానా అని ప్రజలతో మాట్లాడారు.. ఎట్టి పరిస్థితిలో



అయినా నర్సిరెడ్డి గెలవాలని, గెలిపించి నా చేతిలో పెట్టండి, మీ కోసం నేనున్నాను అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందు చర్చించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, పెన్షన్ లు అర్హులకు అందిస్తామని పలు రకాల హామీలు ఇచ్చారు. పులిమామిడి నర్సిరెడ్డి గెలుపు, పల్లెకు అభివృద్ధి సోపానమని అన్నారు.. ఇప్పటికే నర్సిరెడ్డికి గ్రామ స్థాయిలో ఎక్కువ మద్దతు ఉండటం తో, దాదాపు నర్సిరెడ్డి గెలుపు కాయమంటున్నారు రాజకీయ విశ్లేషకులు..



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉపసంహరణ

మర్రిగూడ, డిసెంబర్ 9 (జనం సాక్షి) :

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో మర్రిగూడ మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అంటూ, పందుల జయలక్ష్మిపాండు ప్రచారం చేస్తున్నారు.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మర్రిగూడ మండలంలో ఆయా గ్రామాలలో ప్రచారం చేసిన ఆయన, జరిగిన విషయాలపై ఆరా తీసారు.. కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిని ప్రకటించక పోయినప్పటికి, తాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెప్పుకుంటున్న పందుల జయలక్ష్మి పాండుపై సీరియస్ అయ్యారు. వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడి, మిత్రపక్షం అయిన సిపిఐ పార్టీ బలపరిచిన, యరజాల సుజాత మహేందర్ కు, కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అని చెప్పుకుంటున్న పందుల జయలక్ష్మిపాండు ఎవరో మాకు తెలియనట్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేల్చి చెప్పారు.. కమ్యూనిస్ట్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎరజాల సుజాత మహేందర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ నేతలు ప్రజలను కోరారు. ఈ పరిణామంతో సిపిఐ అభ్యర్థి గెలుపుకాయమని గ్రామంలో చర్చ కొనసాగుతుంది.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్, సిపిఐ నాయకులు బూడిద సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి నవీన్ తదితరులు ఉన్నారు..

